ః "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... ః (17.10.2020)

**01.** పల్లవి ః హంసవాహనముపైన హరి నేడు చూడరో ।
వీణాపాణియై వేయిరాగాలతో ॥ ॥ హంస ॥

**02.** అనుపల్లవి ః అందరి గుండెలలోన అమృతము కురియగ ఆ ... ।
అతివ సింగారములు అలవోకగ నొలికించుచు ॥ ॥ హంస ॥

**03.** చరణం ః భవ్య వేద ధామ । భవ భంజన రామ ।
గగన మేఘశ్యామ । జగన్మోహన సోమ ।
రవి సోముల జడదార్చి రసగానము ఎదదాల్చి ।
అతివ సింగారములు అలవోకగ నొలికించుచు ॥ ॥ హంస ॥

**04.** చరణం ః నిగమాగమ సీమ । సుగుణ సార్వభౌమ ।
హంసయాన కామ । అసురాధిప భీమ ।
పాలు నీరు వేర్పరుచు । పావన యోగీంద్రుడు ।
సారపు విజ్ఞాన నిధి శారదా మూర్తియై ॥ ॥ హంస ॥

\- \- \-